వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాలలోని స్థానిక భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ మరియు వసంత జూనియర్ కళాశాల నందు శనివారం వ్యక్తిత్వ వికాస ప్రేరణ తరగతులు నిర్వహించారు. విద్యార్థులు తనను తాను తెలుసుకొని మంచి విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను వెళ్లాలని, తరగతి గదులు తరగనీ గనులని విద్యార్థులకు బద్ధకమే అసలైన శత్రువులని తనను తాను తెలుసుకొని తనలోని జ్ఞానమును నిలుపుకొని సమాజ భవిష్యత్తు బాగోగులకు ఉపయోగపడే వారి నిజమైన వ్యక్తి అని విద్యార్థులకు పాలమూరు విశ్వవిద్యాలయ ఆచార్యులు రాధా కృష్ణారావు హితవు పలికారు. అనంతరం విద్యార్థులకు మెటీరియల్స్, చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బట్టు రమణారెడ్డి కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

పేదల ఇళ్ల స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలను ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం కనిగిరి పట్టణంలోని 5,10వ వార్డు అర్బన్ కాలనీలల్లో ప్రజలు సమస్యల ఫిర్యాదు మేరకు పర్యటించారు. అర్బన్ కాలనీ వార్డు ప్రజలుకు ప్రభుత్వం పేదలకు నివాసం ఉండుటకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేస్తే వాటిని ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించుకొని పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం స్థలాలు అధిక రెట్లు పలుకుతున్నాయని గతంలో ప్రభుత్వం వారు పేదవారికి ఇల్లు నిర్మించుకోవడానికి స్థలాలు ఇస్తే పేదలు ఇళ్ళు నిర్మించుకునే స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులు ఆక్రమించుకొని సొంతం చేసుకుంటున్నారు.అలా ఆక్రమించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. వైసీపీ నాయకులు దాసరి మురళీ కృష్ణ పాల్గొన్నారు.

కృష్ణా జలాల పునర్ పంపిణీపై గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

విశాలాంధ్ర-పామూరు : కృష్ణా జలాల పంపిణీ పై గెజిట్ నోటిఫికేషన్ రద్దుచేసి, కరువు నివారణ సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ డి. మౌలాలి, సిపిఐ మండల కార్యదర్శి పి.ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఈనెల 20 ,21 తేదీలలో విజయవాడలో జరిగే 30 గంటల నిరసన దీక్షకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ తీవ్రమైన వర్షాభావ పరిస్థితుల వల్ల రాష్ట్రంలో 440 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాల్సి ఉండగా కేవలం 101 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. 30 గంటల నిరసన దీక్షకు అధిక సంఖ్యలో ప్రజలు మేధావులు విద్యార్థులు, మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి సుబ్బారావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఇండ్ల నరసింహారావు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నారాయణరెడ్డి, నజీర్ శ్రీను, ప్రసాదు పాల్గొన్నారు.

రోడ్లు మరమ్మతులు చేయండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ మాజీ మండల అధ్యక్షులు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మొగులూరు చిర్లదిన్నె తారు రోడ్డును తెలుగుదేశం అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో జనసేనతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తిగా రోడ్డు గుంతల మయం అయ్యాయని గత నాలుగు సంవత్సరాలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వ చేసింది ఏమీ లేదని గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజల సమస్యలను పట్టించుకున్న నాయకులు కనిగిరి నియోజకవర్గంలో కనుమరుగయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ జిల్లా ఎస్సీ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, మాలకొండ రెడ్డి, జనసేన పార్టీ అధ్యక్షులు తాతపూడి ప్రవీణ్ కొండు భాస్కర్‌రెడ్డి, ఎస్.కె మౌలాస, ఉపాధ్యక్షులు బొప్పరాజు లక్ష్మీనారాయణ, వాణిజ్య విభాగం అధ్యక్షులు సోమిశెట్టి సుబ్బారావు, ఎం శ్రీని వాసులు రెడ్డి, పల్నాటి గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, పోకల పుల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, ఇస్మాయిల్ పెద్ద కాశయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆటల పోటీలను ప్రధానోపాధ్యాయులు నాగ పద్మజారాణి ప్రారంభించారు. సీనియర్, జూనియర్ విభాగ విద్యార్థులకు పరుగు పందెం, కుర్చీలాట పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనడం విశేషం. మధ్యాహ్నం విద్యార్థులకు గ్రంథాలయ ఆవశ్యకత అంశం మీద వ్యాసరచన, వకృత్వ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు అహ్మద్ షరీఫ్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పిడి సుశీల, పిడి సుమన్ పాల్గొన్నారు.

20న విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కన్స్యూమర్ గ్రీవెన్స్ రీడ్రె స్సెల్ ఫోరం సిజిఆర్ఎఫ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొనకనమిట్లలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశంలో ఈనెల 20వ తేదీ సోమవారం ఉదయం 10 30 గంటల నుంచి మధ్యాహ్నం 1 30 వరకు విద్యుత్ అదాలత్, అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు దరిశి విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ అబ్దుల్ కరీం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సిజిఆర్ఎఫ్ చైర్పర్సన్ రిటైర్డ్ జడ్జి ఎస్ విక్టరీ ఇమ్మానియేల్ ఫోరం సభ్యులు ఒంగోలు విద్యుత్ సూపర్నెంట్ ఇంజనీర్ సత్యనారాయణ విద్యుత్ అధికారులు పాల్గొన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాతపూర్వకముగా కనెక్షన్ నెంబర్ పూర్తి అడ్రస్ సెల్ నెంబర్ అర్జీలో రాసి ఇచ్చి విద్యుత్ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు విద్యు త్తులో అంతరాయాలు హెచ్చుతగ్గులు మీటర్ సమస్యలు పరిష్కరించడం జరుగు తుందన్నారు. విద్యుత్ వినియో గదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అబ్దుల్ కరీం కోరారు.

బాలల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బాలలు దేశ సంపదని, బాలల హక్కుల పరిరక్షణ మన అందరి బాధ్యత అని సీడీపీఓ నాగమణి అన్నారు. బాలల హక్కుల వారోత్సవాల సందర్భంగా స్థానిక కస్తూరిబాగాంధీ విద్యాలయంలో శనివారం బాలల హక్కులపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, సంరక్షణ, బాలల చట్టాలు, ఆరోగ్యం, విద్య, బాల్య వివాహాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సత్యవతి, అంగన్వాడీ సూపర్ వైజర్లు నీలోఫర్, గాలెమ్మ, రంజాబీ, పద్మజ, చెంచులక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గెలుపెవరిది.?

నేడు ఇండియా - ఆస్ట్రేలియా ఫైనల్ మ్యాచ్

- జోరుగా బెట్టింగ్స్
- పబ్లిక్ ఎల్ఈడి స్క్రీన్‌లు ఏర్పాట్లు
- నిండిపోయిన లాడ్జీలు
- ప్రపంచకప్ పైనే చర్చ
- అందరిలోను ఉత్కంఠ

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : వరల్డ్‌కప్ సమరానికి మరో కొన్ని గంటలే వేచి వుంది. ఈ సమరంలో విజయం ఎవరిని వరిస్తుంది. ప్రపంచకప్‌ను ఎవరు చేజిక్కించు కుంటారు. మ్యాచ్ ఎలా ఉండబోతుంది టాస్ ఎవరు గెలుస్తారు ముందుగా బ్యాటింగ్ ఎవరు చేస్తారు ఇరు టీంలలో ఎవరు బాగా రాణిస్తారు. అనేక ప్రశ్నలతో నేడు అహ్మదబాద్‌లో మధ్యాహ్నం 2 గంటలకు క్రికెట్ ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ సమరం ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు కోట్లాదిమంది ఎదురు చూస్తున్నారు. అదే క్రమంలో ప్రకాశం జిల్లాలో కూడా క్రికెట్ అభిమానులు ప్రపంచకప్‌పైనే మాట్లాడుకుంటున్నారు. క్రికెట్‌పై ప్రజల్లో ఉన్న అభిమానాన్ని చూస్తున్న రాజకీయ పార్టీలు కూడా ఈ మ్యాచ్‌ను అందరూ చూసేందుకు కూడా పబ్లిక్ ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయడం విశేషం. ఇప్పటి వరకు ఒక్క ఓటమి కూడా ఎరుగక పది మ్యాచ్‌లలో పది విజయాలను సొంతం చేసుకున్న టీం ఇండియా మంచి జోరుగా ఉంది. ఈ ఫైనల్‌లో ప్రత్యర్థి అయిన ఆస్ట్రేలియాను ఓడించి కప్‌ను గెలవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు. మరో పక్క ప్రత్యర్థి ఆస్ట్రేలియా కూడా మెరుగైన జట్టు. భారత్‌కు దీటైన పోటీ ఇచ్చే టీం. ఇప్పటి వరకు భారత్ రెండు సార్లు వరల్డ్ కప్ విజేతగా నిలిస్తే ఆస్ట్రేలియా ఐదు సార్లు విజేతగా నిలిచింది. ఇరుజట్లు ఆటగాళ్లను గమనిస్తే ఎవరికి వారే మేటి ఆటగాళ్లు. ఇరుజట్లు నేడు ఎలా ప్రదర్శన ఇవ్వబోతున్నారన్నదానిపై అందరిలోను సర్వత్రా చర్చ జరుగుతుంది. భారతదేశంలో జరిగే మ్యాచ్‌లో ఇప్పటి వరకు టీం ఇండియా పదికి పది విజయాలు సాధించింది. ఆస్ట్రేలియా మొదటి రెండు మ్యాచ్‌లలో తడబడినప్పటికీ ఆ తరువాత బాగా పుంజుకొని 8 మ్యాచ్‌లలో విజయం సాధించింది. ఇక ఫైనల్ సమరానికి మరికొన్ని గంటలే సమయం ఉన్న నేపథ్యంలో అందరి దృష్టి ఫైనల్ మ్యాచ్‌పైనే పడింది. ఈ మ్యాచ్‌ను తిలకించేందుకు ముఖ్యంగా యువత కేరింతలు కొడుతున్నారు. జిల్లా కేంద్రమైన ఒంగోలుతో పాటు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న లాడ్జీల్లోని రూములను బుక్ చేసుకున్నారు. రూముల్లో టీవీల ద్వారా మ్యాచ్‌ను తిలకించేందుకు సిద్ధమయ్యారు. బార్ అండ్ రెస్టారెంట్లలో ఉన్న టీవీల్లో మ్యాచ్‌ను తిలకించేందుకు సిద్ధమవుతున్నారు. వరల్డ్‌కప్ ప్రారంభం నుంచి ప్రతి మ్యాచ్‌ను చూసేందుకు హోటళ్లు కిక్కిరిసిన విషయం విదితమే. నేడు ఆదివారం ఫైనల్ మ్యాచ్ కావడం అందరిలో ఉత్కంఠ నెలకొంది. ఆస్ట్రేలియా ఇండియా ముందుగా ఎవరు టాస్ గెలుస్తారు ఎవరు బ్యాటింగ్ చేస్తారనేదానిపై కూడా ఆసక్తి లేకపోలేదు. ఈ క్రమంలో జోరుగా బెట్టింగ్స్ కూడా జరుగుతున్నాయి. గెలుపెవరిదనేదానిపై కూడా పెద్ద ఎత్తున బెట్టింగ్స్ పెడుతున్నారు. అయితే ఈ మ్యాచ్‌లలో బెట్టింగ్స్‌లో కూడా రక్తపుంతలు తొక్కుతుంది. టాస్ ఎవరు గెలుస్తారు అనే దానిపై బెట్టింగ్ మొదలుకొని ఎవరు ఎంత స్కోర్ చేస్తారు టోటల్ స్కోర్ ఎంత చేస్తారు, ఏ బౌలర్‌కు ఎన్ని వికెట్లు పడతాయి అనే దానిపై కూడా బెట్టింగ్స్ పెడుతున్నారు. మొత్తం మీద ఆదివారం సెలవు కావడం, వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కావడం అందరిలో ఆసక్తి నెలకొంది.

దారపనేనిని పరామర్శించిన ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్‌ను ప్రకాశం జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ శనివారము హైదరాబాదులో నిహారిక ఇంటర్ లేక్ నందు దారపనేని స్వగృహంలో పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కనిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాలపై ఇరువురు చర్చించుకున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు ఆరోగ్యానికి సంబంధించిన నియమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్య భద్రతను కాపాడుకుంటూ ఆహార నియమాలు పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఎంఎల్ నారాయణ దారపనేనికి తెలిపారు. కనిగిరి మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయవాది బత్తుల మురళీకృష్ణ పరామర్శించిన వారిలో ఉన్నారు.

పొన్నలూరు ఎస్సైగా సాంబశివయ్య

విశాలాంధ్ర-పొన్నలూరు : నూతన ఎస్సైగా సాంబశివయ్య శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి పొన్నలూరు పోలీస్ స్టేషన్కు బదిలీ అయ్యాడు.

ఒకే పేరు మీద రెండు మరణ ధ్రువీకరణ పత్రాలు

- శానిటరీ ఇన్‌స్పెక్టర్ నిర్వాకం
- మెమో ఇచ్చిన కమిషనర్



విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఒకే పేరు మీద రెండు మరణ ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేయడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్, జనన మరియు మరణ నమోదు అధికారి గుండాల లక్ష్మమ్మ, తండ్రి చెన్నయ్య పేరున ఒక మరణ ధ్రువీకరణ పత్రము, యల్నాటి లక్ష్మమ్మ, భర్త వెలుగొండయ్య పేరుమీద మరొక మరణ ధ్రువీకరణ పత్రమును మంజూరు చేసి ఉన్నారు. ఈ విషయంపై ఈ నెల 14 కురాటి చెన్నకేశవులు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. రెండు మరణ ధృవీకరణ పత్రాలు ఒకే పేరున మంజూరు చేయడం అధికారి నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. ఈ ధ్రువపత్రములు మున్సిపల్ కమిషనర్ ఆమోదం, మార్కా పురం సబ్ కలెక్టర్ ఆమోదం పొందకుండా సంబంధిత రికార్డులను పరిశీలించకుండా మంజూరు చేశారు. శానిటరీ ఇన్స్పెక్టర్ తన విధుల పట్ల బాధ్యతారాహిత్యంగా నిర్లక్ష్యం వహించినందుకు కమిషనర్ శానిటరీ ఇన్స్‌పెక్టర్‌కు అదేరోజు మెమో జారీ చేశారు. ఇప్పటికీ ఎలాంటి సంజాయిషీ ఇవ్వకపోగా విధులకు యధావిధిగా హాజరవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుంది.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని పాడు గ్రామంలో మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తూ కల్పిస్తున్నట్లు వారి పేర్కొన్నారు అంతే కాకుండా మహిళలకు నెలకు 1500 రూపాయలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. రైతన్నలకు సంవత్సరానికి 20000 రూపాయలు చొప్పున అందజేయడం జరుగుతుందని 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య వెలుగొండ మాజీ చైర్మన్ కొండూరు కాశిరెడ్డి నాయకులు జవ్వాజి భాషాపతి నాయుడు భీమాంజనేయరెడ్డి వెంకట్ నారాయణ వెలుగొండ రెడ్డి రామాంజనేయులు వెంకటేశ్వర్లు వెంకటస్వామి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'బాలినేని' చేసిన అభివృద్ధి ఎక్కడా?

రోడ్ల దుస్థితిపై టీడీపీ, జనసేన ఉమ్మడి నిరసన

విశాలాంధ్ర-ఒంగోలు : కనీసం రహదారుల్లో చిన్న చిన్న గోతులను కూడా పూడ్చలేని దుస్థితిలో ఈ చేతకాని ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ షైక్ రియాజ్ ధ్వజమెత్తారు. రహదారుల దుస్థితిపై ఒంగోలు నగరంలో టీడీపీ, జనసేన సంయుక్తంగా 'గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది' పేరుతో శనివారం సాయంత్రం నిరసన కార్యక్రమం చేపట్టారు. కొప్పోలు రోడ్డు లోని రహదారిపై ఉన్న గుంతల వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణమంటేనే ప్రజలు వణికిపోతున్నా రని అన్నారు. రాష్ట్రంలో రహదారులపై ఉన్న గోతులు చెరువులను తలపిస్తున్నా ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం కనీసం రహదారులను నిర్మించలేని దిక్కుమాలిన పరిస్థితిలో ఉందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో 25 వేల కి.మీ. సిమెంటు రోడ్లు వేసినట్టు తెలిపారు. టీడీపీ, జనసేన కలిసి వచ్చే ఎన్నికల్లో సైకో జగన్‌ను గద్దెదింపుతామన్నారు. దాచుకోవడం దోచుకోవడం తప్ప ఎమ్మెల్యే నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో ఉన్న కొండలను, ఇసుక క్వారీలను మొత్తం దోచేశాడని విమర్శించారు. ప్రజలకు అవసరమైన రోడ్లు కనిపించలేదా అని ప్రశ్నించారు. నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ షైక్ రియాజ్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో రోడ్లు మరింత అధ్వానంగా ఉన్నాయన్నారు. జగనన్న రోడ్లు నరకానికి రహదారులుగా ఉన్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, కొటారి నాగేశ్వరరావు, షైక్ కపిల్ బాషా,టీడీపీ డివిజన్ అధ్యక్షులు మునీంద్ర, నడిపినేని భాస్కర్, జనసేన నగర అధ్యక్షులు రమేష్, బండారు మదన్,కే కుసుమ కుమారి,పసుపులేటి సునీతా, నిడమానూరి పావని, బీరం అరుణారెడ్డి, ఆర్ల వెంకట రత్నం, షైక్ హాజీ మునిషా, నాలం నరసమ్మ,టీడీపీ, జనసేన, పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అభివృద్ధి కుంటుపడింది

ముత్తుముల అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి కుంటు పడిందని, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని దిగువమెట్ట గ్రామంలో పర్యటించిన ఆయన ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మ్యాని ఫెస్టోలోని అంశాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలంతా చంద్రబాబు నాయు డుకు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ళ ప్రతాప్ రెడ్డి,కాపు నాయకులు కమతం శ్రీను,దేరంగుల కొండయ్య, స్థానిక టీడీపీ నాయకులు దేవరకొండ రవణమ్మ, ఆవుల లక్ష్మీదేవి, తమ్మినేని వెంకటరావు, చింతల చెన్న రాయుడు, టంగుటూరి వెంకటేశ్వర్లు, ఆర్లగడ్డ హుస్సేని, కామసాని శ్రీను,మేడం వెంకటేశ్వర్లు,విట్టా శ్రీను, మండ్ల శ్రీను, నరసింహులు, గండె కామేశ్వరరావు,మీనిగ ఖాదరయ్య, యర్రబోయిన శ్రీను,భాస్కర్,కాట్రవత్ శ్రీనివాస నాయక్, లాలు నాయక్, రామ నాయక్, రామకృష్ణ నాయక్, కాట్రవత్ శివ నాయక్, కంచర్ల కిరణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మెడబలిమి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-ఎర్రగొండపాలెం : యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఏపీసీసీ సభ్యులు యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి కమిటీలను పూర్తిస్థాయిలో చేపట్టబోతున్నట్లు ప్రతి కార్యకర్తలో ఆత్మ ధైర్యాన్ని నింపి నూతన ఉత్సాహంతో పార్టీ కోసం పదింతలు పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో సందర్శించి ప్రతి ఓటరుకు పాలక ప్రభుత్వ వైఖరిని వివరించే ప్రక్రియకు శ్రీకారం చుట్టనున్నామని తెలిపారు. రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేసే లక్ష్యంతో పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నియోజకవర్గంలోని అందరూ విభేదాలు వీడి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, వెంకటరామయ్య, అచ్యుతరావు, దాసు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీసీపల్లి మండలాన్ని వెలిగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలి

విశాలాంధ్ర-పీసీపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అత్యాల జఘన్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉండి వెనుకబడిన ప్రాంతమైన పీసీపల్లి మండలాన్ని వెలు గొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చే అంశంపై మురుగమ్మి ఎంపిటిసి సభ్యులు చెరుకూరి సతీష్ కుమార్ తీర్మానం చేయగా ఈ తీర్మానాన్ని సభలోని సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించడమైందని ఎంపీపీ జఘన్య తెలిపారు. ముఖ్యంగా మండలంలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉండి కలుషిత తాగడం వలన పీసీపల్లి మండలంలోని అధిక శాతం కిడ్నీ రోగులు ఎక్కువగా ఉన్న ప్రాంతమని తాగునీరు వసతులు లేక మాగాణి భూములు బీడు భూములుగా మారాయని దీంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వస్తుందని ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పీసీపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చి మండలాన్ని సస్యశ్యామలం చేసేందుకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

వీఆర్వోపై చౌటగోగులపల్లి గ్రామస్తులు ఫిర్యాదు

శనివారం జరిగిన సర్వసభ్య సమావేశంలో చౌట గోగలపల్లి విఆర్ఓ పై ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వీఆర్వో సమయపాలన పాటించడం లేదని గ్రామంలో అందుబాటులో ఉండ టం లేదని ప్రజలు ముఖ్యమైన పనుల నిమిత్తం సచివాలయానికి వెళితే అక్కడ అందుబాటులో ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వో తీరుతో విసుగెత్తి పోతున్నామని మండల అధికారులు స్పం దించి వీఆర్వో సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీని వాసులు రెడ్డి ఎంపీపీ అత్యాల జఘన్య జడ్పీటిసి పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ కుమార్ సొసైటీ చైర్మన్ జయరామిరెడ్డి ఎంపీటీసీలు సర్పం చులు మండల అధికారులు పాల్గొన్నారు.

గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : గుంతల ఆంధ్రప్రదేశ్‌కు దారేది అనే కార్యక్రమాన్ని టీడీపీ ఇన్చార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు శనివారం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, జనసేన పార్టీ నాయకులు అధ్యక్షతన గుంతల రోడ్లను పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో మరియు కనిగిరి నియోజకవర్గ హెచ్ఎంపాడు మండలంలో రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని అన్నారు.అలానే ఈ రోడ్ల మరమ్మతలను త్వరిత గతిని పూర్తి చేయకపోతే ఈ కార్యక్రమాన్ని అలానే కొనసాగి స్తామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి,మండల ప్రధాన కార్య దర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, కోటపాటి శేషయ్య,గంగిరెడ్డి రమేష్ రెడ్డి,పెంచికల రామకృష్ణ,గాయం కృష్ణారెడ్డి, మోరా శశికాంత్‌రెడ్డి, మాసేపోగు ఎర్రయ్య, బలసాని కోటయ్య, బ్రహ్మారెడ్డి, చావలి వెంకటేశ్వర్లు గుమ్మ కొండయ్య, దుగ్గెంపూడి అంకిరెడ్డి మరియు జనసేన మండల పార్టీ అధ్యక్షులు ఆకుపాటి వెంకట్రావు, పరిసపోగు కమలాకర్, తదితర టీడీపీ నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఆరోగ్య సంరక్షణ కార్డులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పశుపోషకులకు పశు సంవర్ధక శాఖ అందిస్తున్న పశు ఆరోగ్యసంరక్షణ కార్డులను ఇంటి వద్దకే వచ్చి అందించడం జరుగుతుందని జెడిఎ బేబీ రాణి సూచించారు శనివారం పోతవరం గ్రామంలో పశు ఆరోగ్య సంరక్షణ కార్డుల అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడిఎ బేబీ రాణి మాట్లాడుతూ డిసెంబర్ 31 లోపు జిల్లాలోని అన్ని గ్రామాల్లో పశుపోషకులకు పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. 4 నుండి 8 నెలల వయసు కలిగిన పడ్డదూడలు పెయ్యదూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలను తప్పనిసరిగా వేయించాలన్నారు.

కులగణన సర్వేలో నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ నెల 27 నుంచి నిర్వహించే కులగణన సర్వేలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించ రాదని. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేశారు. నమోదు ప్రక్రియలో ఏమైనా సందేహాలు ఉంటే ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కులగణన సర్వే నిర్వహించాల్సిన తీరుపై శనివారం జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులుతో కలిసి కలెక్టరేట్ నుంచి మున్సిపల్ కమిషనర్లు, ఎం.పి.డి.ఓ.లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కులాల వివరాలను నమోదు చేసేటప్పుడు ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదన్నారు. ఏమైనా సందేహాలు వస్తే సంబంధిత సంక్షేమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి ఇంటిలోని వారి వివరాలను నమోదు చేశాక వాలంటీరు, సచివాలయ ఉద్యోగి తప్పనిసరిగా బయోమెట్రిక్ వేయాలని స్పష్టం చేశారు. సర్వే పూర్తి అయ్యేంత వరకు ఈ వివరాలను నమోదు చేస్తున్న మొబైల్ ఫోన్ను కూడా మార్చరాదని చెప్పారు. ఆయా అంశాలపై సచివాలయ ఉద్యో గులు, వాలంటీర్లకు అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఇందుకోసం ఈ నెల 20, 21 తేదీలలో మండల స్థాయిలో, 22న సచివాలయాల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు. వలసవెళ్లిన వారు కూడా ఈ సర్వే దృష్ట్యా స్వగ్రామాలకు చేరేలా వారి కుటుంబ సభ్యు లతో ముందుగానే మాట్లాడాలని చెప్పారు. ఈ సర్వే జరు గుతున్న తీరును డివిజన్ స్థాయి అధికారులు నిరంతరం పర్య వేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎస్. లక్ష్మా నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పి.జగన్నాధరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఎం.అంజల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఏ. సునీల్ కన్నా, సచివాలయాల నోడల్ ఆఫీసర్ టి.ఉషారాణి, జడ్పీ డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్.సుబ్బారావు, జడ్పీ డిప్యూటీ సి.ఈ.ఓ, సి.హనుమంతరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాతా శిశు వైద్యశాలలో
16 బెడ్లతో అదనపు భవన నిర్మాణం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మాతా శిశు వైద్యశాలలో 16 బెడ్లతో అదనపు భవనాన్ని నిర్మించినట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. శనివారం స్థానిక కోర్టు సెంటర్లోని మాతా శిశు వైద్యశాలలో నిర్మించిన అదనపు భవనాన్ని ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య విధాన పరిషత్ క్రింద ఉన్న మాతాశిశు వైద్యశాలలో ప్రస్తుతం ఉన్న 50 బెడ్ల తోపాటు, నాబార్డు నిధులతో రూ.1.76 కోట్లతో 16 బెడ్ల అదనపు భవనాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఒంగోలు, కొండేపి, ఎస్.ఎన్.పాడు ప్రాంత ప్రజలు ప్రసవాల కోసం ఎక్కువగా ఈ ఆసుపత్రికి వస్తారన్నారు. ప్రస్తుతం ఉన్న గైనకాలజీ, పీడియాట్రిక్ విభాగాలకు ఈ భవనం నిర్మాణం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. అవసరమైన పరికరాలతోపాటు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ అదనపు భవనం ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తోడ్పడు తుందన్నారు. ప్రజలందరూ ఈ సేవలను వినియోగించు కోవాలని కలెక్టర్ కోరారు. ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ అదనపు భవన నిర్మాణం ద్వారా ముఖ్యంగా ప్రసవాలకు, చిన్నపిల్లలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులకు ధీటుగా మౌళిక వసతులు, సదుపాయాలు ఇక్కడ ఉన్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన వైద్య సిబ్బంది. పూర్తి స్థాయిలో ఉన్నట్లు ఆయన చెప్పారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో సి.సి. రోడ్లకు శంఖుస్థాపన చేశారు. ఏ.పి.ఎం.ఎస్.బి.డి.సి. ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు. ఎం.విజయభాస్కర్ డి.సి.హెచ్.ఎస్. ఎస్.ఎన్.మూర్తి, డి.ఈ. ఎం.వి.రత్నం, జె.ఈ. వెంకట్, మెడికల్ సూపరింటెండెంట్స్ వెంకట్రావు, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చప్పర్ల రామయ్య యాదవ్ మృతికి ముత్తుముల సంతాపం

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని అల్లీనగరం గ్రామంలో అనారోగ్యంతో టీడీపీ సీనియర్ కార్యకర్త చప్పర్ల రామయ్య యాదవ్ మరణించగా వారి భౌతికకాయానికి గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు మండల టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

ఎంపీపీ గంగసాని, సింగిల్ విండో చైర్మన్ పువాడి

విశాలాంధ్ర-పామూరు : సిమెంటు రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్ రెడ్డి, సింగిల్ చైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబులు అన్నారు. శనివారం మండలంలోని దాది రెడ్డిపల్లి పంచాయతీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక నాయకులు తో కలిసి లక్ష్మి హుస్సేన్ రెడ్డి, పువాడి వెంకట సుజాత రాంబాబు లు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్ల విజయ భాస్కర్ రెడ్డి, మార్కు గాజులపల్లి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్ష

విశాలాంధ్ర-గిద్దలూరు : డిసెంబర్ 9వ తేదీన జరుగు జాతీయ లోక్ అదాలత్ గురించి శనివారం ఉదయం 11 గంటలకు కోర్ట్ సముదాయము నందు పోలీస్ ఆఫీసర్స్‌తో మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి.దేవేంద్రారెడ్డి మరియు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ ఈ సంవత్సరం జరుగు చివరి లోక్ అదాలత్ కావున కక్షిదారులు అందరు వినియోగించుకునేలా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు ఎక్కువగా రాజీ పడే విధముగా ఇరు వర్గాల వారితో మాట్లాడవలెనని తెలివారు. ఈ కార్య క్రమంలో గిద్దలూరు సి.ఐ.పి.దేవ ప్రభాకర్,కంబం సి.ఐ. ఎం.రాజేష్ కుమార్, సి.ఐ బి.అరుణకుమారి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రఘునాధరెడ్డి మరియు గిద్దలూరు, అర్ధవీడు, కోమరోల్, కంబం, బెస్తవారిపేట యస్.ఐలు పాల్గొన్నారు. మరియు సాయంత్రం 4 గంటలకు బ్యాంక్ ఆఫీసర్స్, రెవిన్యూ, బి.యస్.ఎన్.ల్ అధికారులతో జడ్జి గార్లు మీటింగ్ నిర్వహించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణలోని రెండవ వార్డు నరసింహస్వామి మెట్ల దగ్గర నివాసం ఉంటున్న నన్నే పీరా అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రెండో వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్ మృతుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, అనంతరం నన్నే పీరా అంత్యక్రియలు చేసేందుకు మట్టి ఖర్చులకు రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ ప్రధానకార్యదర్శి బోయిలపల్లి కిషోర్, స్థానికులు షేక్ అలిబాషా, తదితరులు పాల్గొన్నారు.

'ప్రకాశం'ను కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం లోని ఒంగోలు రురల్ మండలం ,సిటీ సమన్వయ కమిటీ సమావేశాన్ని డీసీసీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకరరెడ్డి హాజరయ్యారు.సమావేశానికి రురల్ మండల అధ్యక్షులు తెలగలపూడి బుజ్జి అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షులు ఈదా మాట్లాడుతూ ప్రకాశం జిల్లాని కరువు జిల్లాగా ప్రకటించాలని ,జిల్లాలోని 38 మండలాలలో కరువు విలయ తాండవం చేస్తుందని, రైతులు ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఉందని కనుక అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని, నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ ఈదా డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు రైతులకు పట్టించుకోవటం లేదని, వెంటనే మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకొనేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒంగోలు మండల కమిటీ లను, బూత్ కమిటీలను త్వరగా ఏర్పాటు చేసుకొని ఇంటిం టికి కాంగ్రెస్ పేరుతొ ప్రజల దగ్గరకు వెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్తలు వుద్దండి మల్లికార్జునరావు, రసూల్, కొప్పోలు సుబ్బారావు, ఉంగరాల శ్రీను ఉన్నారు.

ఎక్కడ గొయ్యి ఉందో..ఎక్కడ రోడ్డు ఉందో చెప్పలేం

టీడీపీ, జనసేన గుంతల రోడ్డుపై నిరసన

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్రవ్యాప్తంగా రహదారులు అధ్వానంగా మారాయి.. గోతులు తేలిన రోడ్లపై వాహనదారులు నరకాయాతన పడుతున్నారు. రోడ్లకు మరమ్మత్తులు లేక జనాలు ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాలకు పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. ఎక్కడ గొయ్యి ఉందో.. ఎక్కడ రోడ్డు ఉందో తెలియని దుస్థితి ఏర్పడిందని తెలుగుదేశం, జనసేన పార్టీ కార్యకర్తలు నిరసన తెలిపారు. శనివారం అర్బన్ కాలనీ వద్ద గుంతల కనిగిరికి దారేది.. గుంతల ఆంధ్ర ప్రదేశ్ కి దారేది అంటూ.. ప్లే కార్లు చేతబట్టి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. రాష్ట్రంలో రహదారులు పెద్ద పెద్ద గోతులతో చిత్రమై దారుణంగా మారాయని ప్రజలు తీవ్ర అవస్థలు పడుతుంటే సీఎం జగన్మోహన్‌రెడ్డి మాత్రం పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస మరమ్మత్తులు ఎందుకు చేయటం లేదో అర్థం కావటం లేదని కార్యకర్తలు వాపోయారు. ఈ కార్యక్రమంలో తెదేపా కార్యకర్తలు షేక్ ఫిరోజ్, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ అహ్మద్, తమ్మినేని శ్రీనివాసరెడ్డి, గుడిపాటి ఖాదర్, షేక్ రెహమాన్, యువరాజ్, కోట సురేష్ బాబు, అచ్చాల రవి, అరుణ, పార్వతి, కరిమున్నీసా, జన సైనికులు దొరస్వామి నాయుడు, ఇండ్ల రమేష్, అంజి నాయుడు, సాయి, అక్బర్, ప్రేమ్ కుమార్, కోట బాలు, చంటి, వంశీ, సిసింద్రీ, బాబు, కొండలు తదితరులు పాల్గొన్నారు.

ఉగ్ర గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేస్తాం

వేమూరి రామయ్య బండారు రాజు

విశాలాంధ్ర-పీసీపల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కనిగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి గెలుపు కోసం కలిసికట్టుగా శ్రమిస్తామని తెలుగుదేశం జనసేన మండల పార్టీ అధ్యక్షులు వేమూరి రామయ్య బండారు రాజు లు అన్నారు. శనివారం పిసీ పల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో సైకో జగన్ ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాలపై దాడులు ఎక్కువయ్యాయని మధ్యతరగతి కుటుంబాలు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చిన్నాభిన్నమైపోతున్నాయని నిత్యవసర ధరలు కరెంటు చార్జీలు బస్సు చార్జీలు విచ్చలవిడిగా పెంచి మధ్యతరగతి కుటుంబాల నడ్డి విరిసిన ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి ప్రభుత్వంఅని ఆరోపించారు. 2019 ఎన్నికల ముందు మద్యపాన నిషేధమని చెప్పి అమాంతం ధరలు పెంచుతూ కల్తీమద్యం అమ్ముతూ అనేక మంది ప్రజలు అమాయకులను వారి ప్రాణాలను పొట్టనపెట్టుకుందన్నారు. వైయస్సార్సీపీ ప్రభుత్వంలో సాఫీగా ఉన్న రోడ్ల కంటే గుంతల రోడ్డులే ఎక్కువ అయ్యాయని ఈ గుంతల రోడ్లపై ప్రయాణాలు చేయలేక ప్రజలు అల్లాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర చేస్తుంటే జగన్ గుండాలను పంపించి రాళ్లు విసిరి పవన్ కళ్యాణ్ సభలను భంగం చేయాలని చూస్తుంటే జన సైనికులు ఎక్కడికక్కడ తిరగబడి తిప్పి కొట్టారని జనసేన మండల పార్టీ అధ్యక్షులు బండారు రాజుగారు ఆరోపించారు ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంటు బీసీసెల్ కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగంటి నాగేంద్రబాబు పీసీపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు మూలే వెంకటేశ్వర రెడ్డి నియోజకవర్గ ఎస్సీసెల్ నాయకులు గుంటగాని జోసెఫ్ బద్దెపూడి ఎబినేజర్ మూలె మహేందర్ రెడ్డి మాదాసు చిన్న బ్రహ్మయ్య బండారు శ్రీను టిడిపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

నిధులు కేటాయింపులో ఎమ్మెల్యే జోక్యంపై అభ్యంతరం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండల పరిషత్ తీర్మానం చేసి అన్ని గ్రామాలకు నిధులను సమానంగా కేటాయించి తీర్మానం ఆమోదానికి పంపించగా ఎమ్మెల్యే టిజేఆర్ సుధాకర్ బాబు తన ఇష్ట ప్రకారం ఐదు గ్రామాలకు 60 లక్షలు నిధులను వినియోగించాలని ఆదేశాలు జారీ చేయడంపై మండల సర్వసభ్య సమావేశంలో నిరసన వ్యక్తం అయింది.మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ నలమలపు అంజమ్మ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. తొలుత సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను వివరించారు ఆయా శాఖల పనితీరుపై చర్చించారు. అనంతరం మండలానికి కేటాయించిన 60 లక్షల రూపాయలు 12 మంది ఎంపీటీసీలకు ఒక్కొక్కగా గ్రామానికి 5 లక్షలు చొప్పున కేటాయిస్తూ ఎంపీపీ నలమలపు అంజమ్మ తీర్మానం అందించి తీర్మానాన్ని జిల్లా పరిషత్ సీఈఓ కి ఉపాధి అధికారులకు పంపించారు. స్థానిక ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఎంపీడీవో జయమణితో మాట్లాడి ఆమోదానికి పంపించిన తీర్మానాలను వెనకకు రప్పించి మాచవరం గ్రామానికి 20 లక్షలు అమ్మనబ్రోలుకు పది లక్షలు మరో మూడు గ్రామాలకు మిగిలిన 30 లక్షలు వినియోగించేలా ప్రత్యేక తీర్మానం చేసుకొని పంపించాల్సిందిగా ఎంపీడీవోకు ఆదేశాలు జారీ చేశారు. దాంతో మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో చేయమని ఎమ్మెల్యే ప్రతిపాదనను తెలియజేయడంతో ఎంపీపీ నల్లమలపు అంజమ్మ ఎంపీటీసీ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కొద్దిసేపు సమావేశంలో నిరసన వ్యక్తం చేశారు. ఎంపీపీ అంజమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద మండల పరిషత్ కార్యాలయానికి మంజూరైన 60 లక్షల నిధులను 12 గ్రామాలకు ఎంపీటీసీ సభ్యుల ఆమోదంతో ఒక్కో గ్రామానికి 5 లక్షలు కేటాయించి అందరికీ న్యాయం జరిగేలా ప్రతిపాదన సిద్ధం చేసి ఆమోదానికి పంపించడం జరిగిందన్నారు. తీరా ఎమ్మెల్యే సుధాకర్ బాబు తన ఇష్టా రాజ్యంగా ఎంపీపీ మండల పరిషత్ సభ్యుల నిర్ణయానికి వ్యతిరేకంగా నియంతల వ్యవహరించి ఆమోదానికి వెళ్లిన తీర్మానా లను వెనక్కు పంపించడం సరికాదన్నారు. ఎంపీడీవో తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సుధాకర్ బాబు తనపై ఒత్తిడి తీసుకువచ్చి తీర్మానాలు తాను చెప్పిన విధంగా చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో జయమణి సమావేశంలో వివరించారు. తన మాట ప్రకారం చేయకుంటే బదిలీ చేయిస్తానని ఎమ్మెల్యే సూచించినట్లు ఆమె వివరిం చారు. కేవలం నాలుగు గ్రామాలకే 60 లక్షలు నిధులను కేటా యించాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేయడంపై ఎంపీపీ మండల పరిషత్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీడీవో జయమాణి, తహసిల్దార్ సుజన్ కుమార్, ఏవో వెంకటరావు పాల్గొన్నారు.

శ్రీ హరిహర క్షేత్రంలో నేటి నుంచి స్వాములకు నిత్యాన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఆదివారం నుండి సర్వ దీక్షా స్వాములకు ఏటా ఆనవాయితీగా జరుగు నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభి స్తున్నట్లు శ్రీ హరిహర క్షేత్రం ప్రతి నిధులు ఒక ప్రకటనలో తెలియచేసారు. పవిత్ర కార్తీకమాసం సందర్భంగా క్షేత్రంలో ఆదివారం ఉదయం మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంప తులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అలంకారాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటలకు హరిహర సుత అయ్యప్పస్వామి వారికి గంగ పూజ, పంచామృత, అభిషేకాలతో పాటు కలశ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రతినిధులు తెలిపారు. శిద్దా వెంకటేశ్వర్లు శ్రీమతి వెంకట సుబ్బమ్మల అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో ఆదివారం నుండి ప్రారంభం కానున్న నిత్యాన్న దాన కార్యక్రమంలో మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, వారి కుటుంబ సభ్యులు ప్రారంభిస్తారని ఆలయ ప్రతినిధులు తెలిపారు.

కస్తూర్బాలో వ్యాసరచన క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : కస్తూర్బా గాంధీ పాఠశాలలో గ్రంథాలయాల 56వ వారోత్సవల సందర్భంగా శనివారం విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు క్విజ్ గ్రంథ పాలకుడు అల్ల భాస్కరరావు మాట్లాడుతూ వారోత్సవాలను విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని విజ్ఞానం వైపుగా అడుగులు వేయాలని గ్రంథాలయాల ద్వారా ఎంతో విజ్ఞానాన్ని కూడగట్టుకోవచ్చని అన్నారు. ఈ క్రమంలో సైస్కూల్ నందు విద్యార్థులకు డాన్స్ పోటీలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సుశీల కొండమ్మ డ్రిల్ మాస్టర్ జోష్న రజిత ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

చదరంగం పోటీలు

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లుపాడు శాఖాగ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథా లయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథ పాలకుడు పి.వి. సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు చదరంగం పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ చదరంగం పోటీలకు ఉపాధ్యాయులు శ్రీనివాసులు, శాస్త్రి, ఎం ప్రకాష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొని చెస్ పోటీలను నిర్వహించడం జరి గింది. ఈ చెస్ పోటీలకు జడ్పీహెచ్ హై స్కూల్ తర్లుపాడు, చిన్నారెడ్డి పల్లె, మీర్జా పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మరియు లూథరన్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు 52 మంది పాల్గొనడం జరిగినది. ఆదివారం బాలికలకు ముగ్గుల పోటీలు తదుపరి పాటల పోటీలు నిర్వ హించడం జరుగుతుందని గ్రంథపాలకుడు తెలియచేశారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పట్టణంలోని 13వ వార్డుకు చెందిన షేక్ మహబూబ్ బాషాకు వైద్య చికిత్సల నిమిత్తం రూ.60 వేలను ఎమ్మెల్యే బుర్రా మధు సూదన్ యాదవ్ సీఎం సహాయం నిధి నుంచి మంజూరు చేయించారు. ఈ మేరకు రూ. 60 వేల చెక్కును మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్,13వ వార్డు కౌన్సిలర్ సయ్యద్ రిజ్వానా ఖాలక్ చేతుల మీదుగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ డివిఎస్ నారాయణ రావు, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్లు తమ్మినేని సుజాత,పసుపులేటి దీప, షేక్ జాస్మిన్, వేల్పుల వెంకటేశ్వర్లు, దేవకి రాజీవ్, నక్క రామకృష్ణ,పోతిరెడ్డి రాజ శేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు గోవర్ధన్ రెడ్డి, అరుణోదర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిల్ అవినీతి ఫుల్

విశాలాంధ్ర-పామూరు : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో అభివృద్ధి నిల్, అవినీతి ఫుల్ అని జనసేన జిల్లా కార్యదర్శి రహీముల్ల, తెలుగు యువత నాయకులు ఎంపిటిసి బొల్లా నరసింహారావు చౌదరిలు అన్నారు. శనివారం టీడీపీ, జనసేన పార్టీలు సంయుక్త ముగా ఆంధ్రప్రదేశ్‌కు దారేది కార్యక్రమంను పట్టణంలోని స్థానిక డివి పాలెం, కొత్తపల్లి, తాతాయి పల్లి వెళ్లే రహదారులలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రమంతా రోడ్లు గుంతలతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నదన్నారు. బూటకపు సంక్షేమ పథకాలతో దోసుకుంటున్నారని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంట్ కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, పందిటి హరీష్, ఇర్రి కోటిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, షేక్ కాజా రంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలే పునాది

- ఎంఈఓ మాల్యాద్రి

విశాలాంధ్ర-కంభం : కంభం పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికలే ప్రధాన భూమికలని ఎంఈఓ బి.మాల్యాద్రి 1, కె.శర్వాణిలు 2, పేర్కొన్నారు. వార్షిక కార్యచరణ ప్రణాళి కల్లో భాగంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబం ధించిన సూక్ష్మ ప్రణాళికలను రూపొందించేందుకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ఎం.శామ్యూల్, జి.ఎస్.మనోహర్ రెడ్డి ఆర్పీలుగా వ్యవహరించి ప్రణాళికల తీరుతెన్నులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానో పాధ్యాయులు సిఆర్పీలు, మండల సమన్వయకర్త చిన్ని. పద్మావతి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్లానింగ్ సమావేశం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాలకు సంబం ధించిన, సమగ్ర విషయాల గురించి, స్కూల్ డెవలప్మెంట్, సంవత్సర బడ్జెట్ ప్లానింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల విద్యా శాఖ అధికారులు బి.మస్తాన్ నాయక్, ఎం.కొండలరావులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ప్రతి విద్యార్థి పూర్తి సమాచారం పాఠశాల స్థితిగతులు పాఠశాల అవసరాలు గుర్తించి మండల విద్యా శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు. అలాగే నాడు నేడు,జగనన్న గోరుముద్ద సక్రమంగా నిర్వహించాలని, త్వరలో ఎస్ఏ వన్ పరీక్ష ఉనందున్న విద్యరులకు ఉదాహరణ పరీక్షలు నిర్వహించాలని,అలాగే ఎస్ ఎం సి గ్రాంట్ పడిన పాఠశాలలు పాఠశాల కు అవసరం అయినా పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ చైర్మన్‌లు మరియు మండల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్లోరిన్‌పై అవగాహన

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఫ్లోరిన్ వ్యాధిపై దూపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం దూపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారినీ లక్ష్మి దేవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఫ్లోరిన్ కన్స ల్టెంట్ ప్రత్యేక అధికారి అనిల్ ముందుగా 3,4,5 తరగతుల విద్యార్థులకు ఫ్లోరిన్ పరీక్షలు నిర్వహించారు. ఫ్లోరిన్ రాకుండా ఉండేందుకు తేసుకోవల్సిన జాగ్రతలు వివరిం చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ రమేష్, సూపర్వైజర్ శ్రీనివాసులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

సహకార రంగానికి ప్రాధాన్యతనిచ్చిన సీఎం జగన్

కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ ప్రసాద్ రెడ్డి (బన్నీ)

విశాలాంధ్ర-పామూరు : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు నిధులతో పాటు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని ఒంగోలు కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ ప్రసాద్‌రెడ్డి (బన్నీ) అన్నారు. అఖిలభారత వ్యవసాయ సహకార వారోత్సవాల సందర్భంగా స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ సమావేశం చైర్మన్ పువ్వాడ వెంకట సుజాత రాంబాబు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ సహకార బ్యాంకులకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తరువాత ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయిస్తున్నారన్నారు. ప్రకాశం జిల్లా బ్యాంకుకు 30 కోట్ల వరకు నిధులు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సహకార బ్యాంకులు కమర్షియల్ బ్యాంకులతో పోటీపడి రుణమాలను ఇవ్వడమే గాక డిపాజిట్ దారులకు అత్యధిక వడ్డీలను ఇస్తున్నాయన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాలో సహకార సంఘాలు వెనకబడి ఉన్నా యన్నారు. సహారా బ్యాంకులో రైతులు ఖాతాలు ప్రారంభించి అభివృద్ధికి సహకరించి రైతులు కూడా అభివృద్ధి చెందాలని సూచించారు. ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్‌రెడ్డి మాట్లాడుతూ వెనకబడిన పామూరు ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంకుకి అత్యధికముగా నిధులు కేటాయించి రైతులకు వ్యవసాయ రుణాలు మంజూరు చేయించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, మండల యువజన అధ్యక్షులు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్, మాజ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, డైరెక్టర్స్ చేనికిల శ్రీనివాసులు, సలీం, డీసీఓ పి రాజశేఖర్ కరుణాకర్ థామస్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.

తెలంగాణ ఎన్నికల్లో గద్దరన్న బిడ్డను, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజావాణి ప్రజా యుద్ధ నౌక స్వర్గీయ గద్దర్ అన్న బిడ్డ సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నెలమ్మ గద్దర్‌ను గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ తెలియజేశారు. తెలంగాణలో పార్టీ విజయానికి గత రెండు రోజులుగా ప్రచారం చేస్తున్నామని కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలమ్మ గద్దర్ కచ్చితంగా విజయం సాధిస్తుందని తెలిపారు. శనివారం ఉదయం కాంగ్రెస్ అభ్యర్థి వెన్నెలమ్మతో కలిసి కంటోన్మెంట్ నియోజక వర్గంలోని అన్నా నగర్ శ్రీ విఘ్నేశ్వర మల్లికార్జున స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్థానిక బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.